## విలేకరులు కావలెను

**రన్ న్యూస్ తెలుగు దినపత్రిక**

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న రన్ న్యూస్ తెలుగు దిన పత్రికకు పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. రెండు తెలుగు రాష్ట్రాల వ్యాప్తంగా అసెంబ్లీ నియోజకవర్గాలలో విలేకరులు కావలెను. ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

**సెల్ : 94932 79768**

ఎడిటర్ దాసరి మధుసూదన్



RNI No. TGTEL/25/A4367

# రన్ న్యూస్

ప్రతి అక్షరం ప్రజల కోసం

**జాతీయ తెలుగు దిన పత్రిక**







PUBLISHED FROM : WARANGAL | సంపుటి : 1 | సంచిక : 189 | శనివారం 4 ఏప్రిల్ 2026 | ఎడిటర్ : దాసరి మధుసూధన్ | పేజీలు :4 | వెల : 4/-


# ఒక్కో గిరిజన కుటుంబానికి ఆవు, గేదె ఇస్తాం

అసోంలో వరుసగా మూడోసారి బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే రాష్ట్రంలో చొరబాటుదారులను అరికడుతుందని కేంద్ర హోం మంత్రి అమిత్ షా తెలిపారు. అలాగే చొరబాటుదారులను అసోం నుంచి వెనక్కి పంపుతుందని వెల్లడించారు. గిరిజన వర్గాల అభివృద్ధి, సంక్షేమంపై దృష్టి సారిస్తుందని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో ప్రతి జిల్లాలో ఒక పెద్ద డెయిరీని ఏర్పాటు చేస్తుందని పేర్కొన్నారు. ప్రతి గిరిజన కుటుంబానికి ఒక ఆవు, ఒక గేదెను ఇస్తుందని స్పష్టం చేశారు. అసోంను కాంగ్రెస్ పార్టీ చొరబాటుదారులకు అడ్డాగా మార్చిందని ఆరోపించారు. ఈ మేరకు అసోంలోని గోల్పారాలో జరిగిన బహిరంగ సభలో అమిత్ షా వ్యాఖ్యానించారు. "కాంగ్రెస్ అసోంను చొరబాటుదారులకు కేంద్రంగా మార్చింది. వారి ప్రభుత్వం అధికారంలోకి వస్తే గిరిజన ప్రాంతాల్లోకి కూడా చొరబాటుదారులు వస్తారు. వరుసగా మూడోసారి బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చొరబాటుదారులను ఎంపిక చేసి వెనక్కి పంపుతుంది. చొరబాటుదారులందరినీ గుర్తించాం. ప్రస్తుతం సమయం కొంచెం తక్కువగా ఉంది. మాకు ఐదేళ్ల సమయం ఇవ్వండి. మేము గుర్తించిన చొరబాటుదారులను దేశం నుంచి వెళ్లగొడతాం. కాంగ్రెస్ పాలనలో గిరిజన సమాజ అభివృద్ధికి కేటాయించిన బడ్జెట్ రూ. 25,000 కోట్లు. నరేంద్ర మోదీ ప్రభుత్వం దాన్ని రూ. 1.38లక్షల కోట్లకు పెంచింది" అని అమిత్ షా పేర్కొన్నారు.

**గిరిజనుల సంక్షేమం గురించి కాంగ్రెస్ మాట్లాడదు : అమిత్ షా**

కాంగ్రెస్ పదేపదే ఎన్నికల్లో పోటీ చేయడానికి అసోంకు వస్తుందని, కానీ ఇక్కడి గిరిజనుల సంక్షేమం గురించి ఒక్కసారి కూడా మాట్లాడలేదని అమిత్ షా ఆరోపించారు. స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు గడిచాయని, కానీ వారు (కాంగ్రెస్) ఒక్క గిరిజన మహిళనూ రాష్ట్రపతిని చేయలేదని




అన్నారు. కేవలం ప్రధాని మోదీ మాత్రమే గిరిజన సోదరి ద్రౌపదీ ముర్మును రాష్ట్రపతిని చేశారని వెల్లడించారు. "దేశవ్యాప్తంగా ఉన్న గిరిజన వర్గాల కళ, సంస్కృతి, వంటకాలు, వస్త్రధారణ, సంగీతం, నృత్యాలను ప్రధాని మోదీ ప్రపంచ వేదికపై ప్రోత్సహించారు. ఈ దుధ్నోయ్ నదిని పాల నది అని పిలుస్తారు. అందుకే దీనికి దుధ్నోయ్ అనే పేరు వచ్చింది. ఇక్కడ ఒక్క డెయిరీ అయినా ఉందా?. రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తే అసోంలో ప్రతి జిల్లాలోనూ ఒక డెయిరీని ఏర్పాటు చేస్తుంది. అలాగే ప్రతి గిరిజన కుటుంబానికి ఒక ఆవు, ఒక గేదెను అందిస్తుంది" అని అమిత్ షా స్పష్టం చేశారు.

**వివక్ష లేని పాలనను అందించడానికి ఎన్‌డీఏ కృషి : యూపీ సీఎం యోగి**

బీజేపీ నేతృత్వంలోని ఎన్‌డీఏ ప్రభుత్వం దేశ సంస్కృతి, సంప్రదాయాలు, వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్లడానికి కృషి చేసిందని ఉత్తర్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ తెలిపారు. అలాగే ఎన్‌డీఏ సర్కార్ సేవా దృక్పథంతో వివక్ష లేని పాలనా ప్రయోజనాలను దేశంలోని ప్రతి పౌరుడికి అందించడానికి కృషి చేస్తోందన్నారు. డబుల్ ఇంజిన్ ప్రభుత్వం గత పదేళ్లలో అసోం పునరుజ్జీవాన్ని సాకారం చేయడానికి తన నిబద్ధతను చాటుకుందని చెప్పారు. కాంగ్రెస్ తన పాలనలో అసోంలో అరాచకత్వం, అల్లర్లు, చొరబాట్లను ప్రోత్సహించిందని ఆరోపించారు. తద్వారా అసోంలో పౌరుల భద్రతకు ఆటంకం కలిగించిందని మండిపడ్డారు. బార్పేటలో జరిగిన బహిరంగ సభలో యోగి పాల్గొని ఈ వ్యాఖ్యలు చేశారు.

**కాంగ్రెస్‌పై నితిన్ నబీన్ మండిపాటు**

అసోంకు దక్కాల్సిన హక్కులు దక్కేలా చూడటానికి తాము పోరాడుతామని బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ కామరూప్?లో జరిగిన బహిరంగ సభలో వ్యాఖ్యానించారు. ఆనాటి కాంగ్రెస్ సర్కార్ అక్రమంగా చొరబాటుదారులకు అప్పగించిన భూములను తిరిగి అసోం ప్రజలకు అప్పగించడానికి హిమంత బిశ్వశర్మ నేతృత్వంలోని ఎన్‌డీఏ సర్కార్ కృషి చేసిందని కొనియాడారు.

**అసోంలో ఎన్‌డీఏ హ్యాట్రిక్ ఖాయం : కేంద్ర సహాయ మంత్రి పవిత్ర**

అసోంలోని ప్రతి నియోజకవర్గంలోనూ ప్రజలు తమను ఆశీర్వదిస్తున్నారని కేంద్ర సహాయ మంత్రి పవిత్ర మార్గరీటా తెలిపారు. వరుసగా మూడోసారి ఎన్‌డీఏ ప్రభుత్వమే అధికారం చేపట్టబోతోందని తమకు పూర్తి నమ్మకం ఉందన్నారు. నజీరా నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థి మయూర్ బోర్గొహైన్ కనీసం 30,000 ఓట్ల మెజారిటీతో విజయం సాధిస్తారని అంచనా వేశారు.

కాగా, అసోంలో ఏప్రిల్ 9న ఒకే విడతలో ఎన్నికల పోలింగ్ జరగనుంది. మే 4న ఎన్నికల ఫలితాలు విడుదల కానున్నాయి. అధికార ఎన్‌డీఏ హ్యాట్రిక్ కొట్టేందుకు శాయశక్తులా ప్రయత్నిస్తోంది. పదేళ్ల తర్వాత అధికారాన్ని చేజిక్కించుకునేందుకు విపక్ష కాంగ్రెస్ కూటమి సర్వశక్తులు ఒడ్డుతోంది.

# రాజకీయ లబ్ధి కోసమే ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలు

మోదీ సర్కార్ పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలను నిర్వహించడంపై కాంగ్రెస్ తీవ్ర ఆరోపణలు చేసింది. బంగాల్, తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో రాజకీయ లబ్ధి పొందడం కోసమే కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు నిర్వహిస్తోందని విమర్శించింది. మహిళా రిజర్వేషన్ల చట్ట సవరణ, నియోజకవర్గాల పునర్విభజన బిల్లులను ఆమోదించేందుకు ఇలా చేస్తోందని వ్యాఖ్యానించింది. ఇది ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఘోరంగా ఉల్లంఘించడమేనని మండిపడింది. తొందరపాటుతో నియోజకవర్గాల పునర్విభజన కోసం ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నం ప్రమాదకరమైన పరిణామాలకు దారితీస్తుందని విమర్శించింది. ఈ మేరకు కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి (కమ్యూనికేషన్స్ ఇన్‌ఛార్జ్) జైరాం రమేశ్ మీడియా సమావేశంలో వ్యాఖ్యానించారు.

"నారీ శక్తి వందన అధినియమ్- 2023 బిల్లు ఆమోదం పొంది 30 నెలల అయ్యింది. ఇంతకాలం ప్రభుత్వం నిద్రపోయిందా ఎన్నికల సమయంలో రాజకీయ లబ్ధి కోసం ప్రభుత్వం ఇలా చేస్తోంది. నియోజకవర్గాల పునర్విభజనపై ప్రభుత్వం నుంచి ఎలాంటి అధికారిక సమాచారం గానీ, ప్రతిపాదన గానీ రాలేదు. అయితే అనధికారికంగా లోక్‌సభ సీట్లలో దామాషా ప్రకారం పెరుగుదల ఉంటుందని మాకు తెలిసింది. దామాషా ప్రకారం లోక్‌సభ సీట్లలో పెరుగుదల ఉంటుందని చెబుతున్నప్పటికీ, వాస్తవానికి చిన్న రాష్ట్రాలు, అలాగే దక్షిణ, ఈశాన్య, పశ్చిమ రాష్ట్రాలు తీవ్రంగా నష్టపోతాయి. ప్రతిపాదిత బిల్లుతో ఉత్తర్‌ప్రదేశ్‌లో లోక్‌సభ సీట్లు 120కి పెరుగుతాయి. దక్షిణాది రాష్ట్రమైన కేరళలో లోక్‌సభలో సీట్ల సంఖ్య గరిష్ఠంగా 40కి మాత్రమే చేరుకుంటుంది. అనధికారికంగా మాకు అందిన సమాచారం ప్రకారం దామాషా ప్రకారం లోక్‌సభ సీట్ల పెంపు చాలా రాష్ట్రాలకు ప్రమాదకరం" అని జైరాం రమేశ్ తెలిపారు.



**'15రోజుల తర్వాత ప్రత్యేక సమావేశాలు నిర్వహించొచ్చు కదా'**

ఈ ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలను 15రోజుల తర్వాత (ఏప్రిల్ 29 తర్వాత) ఏర్పాటు చేయలేకపోయారా? అని జైరాం రమేశ్ ప్రశ్నించారు. తమిళనాడు, బంగాల్ ఎన్నికలను ప్రభావితం చేయడం, రాజకీయ లబ్ధి పొందడమే లక్ష్యంగా ఈ స్పెషల్ సెషన్‌ను ఏర్పాటు చేస్తున్నారని మండిపడ్డారు. ఈ ప్రభుత్వం కథన నిర్వహణ సూత్రంపై పనిచేస్తుందని ఆరోపించారు. "ఏప్రిల్ 16, 17, 18 తేదీల్లో ఉభయ సభలు సమావేశమవుతాయని, అందుకోసం పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలను నిర్వహిస్తున్నామని కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. నారీ శక్తి వందన అధినియమ్‌లో సవరణలు చేసేందుకు కాంగ్రెస్‌తో చర్చలు జరపాలని ప్రభుత్వం కోరుకుంటోందని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు మార్చి 16న కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గేకు లేఖ రాశారు. దానిపై ఖర్గే స్పందిస్తూ ప్రభుత్వం విభజించి పాలించు విధానాన్ని పాటిస్తుందని అన్నారు. అందుకే అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని కేంద్రాన్ని కోరారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లో ఉండడం, రాజకీయ పార్టీలు ఎన్నికల్లో బిజీగా ఉన్నందున ఏప్రిల్ 29 తర్వాతే ఆల్ పార్టీ మీటింగ్ ఏర్పాటు చేయాలని విపక్ష పార్టీలు మార్చి 24న రిజిజుకు లేఖలు రాశాయి. రెండు రోజుల తర్వాత అంటే మార్చి 26న రాజ్యాంగ సవరణపై చర్చలు జరిపేందుకు కాంగ్రెస్ తమను కలవాలని రిజిజు ఖర్గేకి లెటర్ రాశారు. ఏప్రిల్ 29 తర్వాత అఖిలపక్ష సమావేశం జరపాలని ఖర్గే పునరుద్ఘాటించారు."

**మోదీ సర్కార్ ఏకపక్ష నిర్ణయం తీసుకుంది : జైరాం రమేశ్**

కేరళ, అసోం ఎన్నికలకు ముందు ఏప్రిల్ ఆరంభంలోనే పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలను ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించుకుందని జైరాం రమేశ్ ఆరోపించారు. అయితే కొంతకాలం పాటు లేఖల మార్పిడి కొనసాగడంతో వారి ప్రయత్నం విఫలమైందన్నారు. ఇప్పుడు బంగాల్, తమిళనాడులో ఎన్నికల ప్రచారం జరుగుతున్నప్పుడు, ఎన్నికల ప్రవర్తనా నియమావళి కూడా అమల్లో ఉన్న సమయంలో పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలను నిర్వహించాలని మోదీ ప్రభుత్వం ఏకపక్ష నిర్ణయం తీసుకుందని విమర్శించారు.

"ఈ లేఖలన్నింటిలో మహిళా రిజర్వేషన్ బిల్లు సవరణ గురించి మాత్రమే ప్రస్తావన ఉంది. కానీ ఇప్పుడు ఈ ప్రత్యేక సమావేశం నియోజకవర్గాల పునర్విభజన గురించి కూడా అని స్పష్టమైంది. డీలిమిటేషన్ కూడా అజెండాలో ఉందని కిరణ్ రిజిజు ఎప్పుడూ చెప్పలేదు. 2023 సెప్టెంబర్‌లో మహిళా రిజర్వేషన్ల బిల్లు ఆమోదం పొందినప్పుడు జనాభా లెక్కలు, డీలిమిటేషన్ తర్వాత దానిని అమలు చేస్తామని ప్రభుత్వం చెప్పింది. జనాభా లెక్కలు, నియోజకవర్గాల పునర్విభజన వరకు అవసరం లేదు, వెంటనే మహిళలకు రిజర్వేషన్లు అమలు చేయాలని ఖర్గే అప్పట్లో డిమాండ్ చేశారు" అని జైరాం రమేశ్ పేర్కొన్నారు.

# ఇండియన్ నేవీ అమ్ములపొదిలోకి

భారత నౌకాదళ అమ్ముల పొదిలో మరో అస్త్రం చేరింది. పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో అణుశక్తితో రూపొందించిన జలాంతర్గామి ఐఎన్ఎస్ అరిదమాన్‌ను లాంఛనంగా ప్రవేశపెట్టారు రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్. ఫలితంగా అణు నావికాదళ విభాగం మరింత బలోపేతం అయింది. అంతకుముందు అత్యాధునిక యుద్ధ నౌక ఐఎన్ఎస్ తారాగిరి శుక్రవారం జలప్రవేశం చేసింది. విశాఖ నేవల్ డాక్ యార్డులో జరిగిన కార్యక్రమంలో కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ చేతుల మీదుగా దీన్ని కమిషన్ చేశారు. ఈ కార్యక్రమానికి సీడీఎస్ జనరల్ అనిల్ చౌహన్, నౌకాదళ అధిపతి దినేశ్ కె.త్రిపాఠి, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు. భారత్ అత్యంత గోప్యంగా షిప్ సబ్‌మెర్సిబుల్ బాలిస్టిక్ న్యూక్లియర్ ప్రాజెక్ట్‌ను తీసుకువచ్చింది. ఈ ప్రాజెక్ట్ కింద ఐఎన్ఎస్ అరిహంత్ మొదటి నౌక కాగా, దాని తర్వాత ఐఎన్ఎస్ అరిఘాట్ అనే మరో నౌక వచ్చింది. తాజాగా మూడో నౌక ఐఎన్ఎస్ అరిదమాన్?ను కమిషన్ చేశారు. విశాఖపట్నంలో నిర్మించిన ×చీూ అరిదమాన్‌ను ఈ నౌకను అనేక నెలల పాటు సముద్ర పరీక్షలు చేసిన తర్వాత నౌక దళంలోకి ప్రవేశపెట్టారు. ఐఎన్ఎస్ అరిహంత్ భారత్ మొట్టమొదటి స్వదేశీ అణు జలాంతర్గామి. దీనిని జూలై 2009లో ప్రారంభించి 2016లో నౌకాదళంలోకి ప్రవేశపెట్టారు. రెండో నౌక ×చీూ అరిఘాట్‌ను ఆగస్టు 2024లో ప్రవేశపెట్టింది. అణుశక్తితో నడిచే జలాంతర్గాములను కలిగి ఉన్న కొన్ని దేశాల జాబితాలో భారత్? కూడా చేరింది. ప్రస్తుతం అమెరికా, రష్యా, బ్రిటన్, ఫ్రాన్స్, చైనా వద్ద ఈ జలాంతర్గాములు ఉన్నాయి.

**శత్రువుల రాడార్‌లకు కనిపించకుండా పనిచేసే సామర్థ్యం**

స్టెల్త్ సాంకేతికతతో రూపొందించిన తారాగిరి భారత సముద్ర సరిహద్దు రక్షణలో కీలక పాత్ర పోషించనుంది. నీలగిరి శ్రేణి 17-ఏలో నాలుగో ప్రాజెక్టుగా ఈ యుద్ధనౌకను ముంబయిలోని మజగాన్ డాక్ షిప్‌బిల్డర్స్ లిమిటెడ్ (ఎండీఎల్)లో నిర్మించారు. స్వదేశీ ఆధునిక సాంకేతికత వినియోగంలో 75 శాతానికిపైగా సూక్ష్మ, చిన్న మధ్య తరహా పారిశ్రామిక రక్షణ ఉత్పత్తుల తయారీ సంస్థలు భాగస్వామ్యం అయినట్లు నేవీ వర్గాలు వివరించాయి. శత్రువుల రాడార్‌లకు కనిపించకుండా పనిచేసే సామర్థ్యం ఈ యుద్ధనౌక ప్రత్యేకత. ఐఎన్ఎస్ తారాగిరిని గతేడాది నవంబరు 28న నేవీకి అప్పగించారు.

**ఐఎన్ఎస్ తారాగిరి విశేషాలివే**

149 మీటర్ల పొడవు, 17.8 మీటర్ల వెడల్పుతో 6,670 టన్నుల బరువు ఉండే ఐఎన్ఎస్ తారాగిరి కంబైన్డ్ డీజిల్/గ్యాస్ ఆధారిత ప్లాంటుతో సముద్ర జలాల్లో గంటకు 28 నాట్స్ వేగంతో ప్రయాణించగలదు. ఇందులో నిశ్శబ్ద ఫిరంగుల (స్టెల్త్ ఫ్రిగేట్)తో కూడిన ఆధునిక టెక్నాలజీ ఉంది. బరాక్-8 వంటి విమాన విధ్వంసక, 8 బ్రహ్మోస్ నౌకా విధ్వంసక క్షిపణులు ఇందులో ఉన్నాయి. యాంటీ సబ్‌మెరైన్ వార్ఫేర్ వ్యవస్థతోపాటు, శత్రువుల జాడను, ముప్పును ముందే పసిగట్టే రాడార్ వ్యవస్థ ఉంది. భారత్‌ను బలమైన నౌకాదళ శక్తిగా తీర్చిదిద్దడంలో నావల్ సైన్స్, టెక్నలాజికల్ లాబొరేటరీ చేస్తున్న కృషిని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ప్రశంసించారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు "పేస్ వాష్ ప్రోగ్రాము "

**జిల్లా వ్యాప్తంగా పోలీసుల ప్రత్యేక చర్యలు. తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్ సుబ్బరాయుడు ఐపీఎస్.ఆదేశాల మేరకు,**



**రన్ న్యూస్ తిరుపతి జిల్లా ప్రతినిధి** జిల్లా వ్యాప్తంగా ప్రధాన రహదారులపై రాత్రి వేళల్లో "పేస్ వాష్ ప్రోగ్రాము " కార్యక్రమాన్ని పోలీస్ అధికారులు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం రోడ్డు ప్రమాదాలను నిజిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ ఆదేశాల మేరకు 'రోడ్డు భద్రత' పై వాహనదారులకు అవగాహన కార్యక్రమం సి. కె దిన్నె సి.ఐ బాల మద్దిలేటి రన్ న్యూస్ కడప జిల్లా ప్రతినిధి జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ ఆదేశాల కడప డి.ఎస్పీ ఎ. వెంకటేశ్వర్లు పర్యవేక్షణ లో సి. కె దిన్నె సి.ఐ బాల మద్దిలేటి ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం ఊటుకూరు సర్కిల్ వద్ద వాహనదారులకు ట్రాఫిక్ నియమ నిబంధనలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సీట్ బెల్ట్ ధరించాలని, ద్విచక్ర వాహన దారులు హెల్మెట్ తప్పనిసరిగా పెట్టుకోవాలని సూచించారు. మైనర్ లకు తల్లిదండ్రులు వాహనాలు ఇవ్వకూడని, మైనర్లు వాహనాలునడుపుతూ పట్టుబడితే వాహనాలు సీజ్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించడం జరుగుతుందన్నారు. కంపెనీ ఫిట్టెడ్ సైలెన్సర్లు కాకుండా మార్చివేసి అధిక శబ్దం వచ్చి ధ్వని కాలుష్యం కలిగించే ఇతర సైలెన్సర్లు బిగించి నడిపే ద్విచక్ర వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు.యువత ఓవర్ స్పీడ్, ర్యాష్, నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేసి ప్రమాదాల బారిన పడుతున్నారని, డ్రైవింగ్ లో సెల్ ఫోన్ మాట్లాడటం ప్రమాదకరమని హెచ్చరించారు. మద్యం సేవించి వాహనాలు నడపకూడదని చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. రోడ్డు ప్రమాదాల వల్ల ఒక కుటుంబం ఆర్థికంగా ఎంతో నష్టపోతుందని, కుటుంబ పెద్ద తీవ్రంగా గాయపడితే కుటుంబ సభ్యుల మనో వేదన లాంటి దుస్థితి ఎవ్వరికీ రాకూడదన్నారు. అందరూ తమ వంతు బాధ్యత గా రోడ్డు ప్రమాదాల నియంత్రణ కు సహకరించాలని సి. కె దిన్నె సి.ఐ బాల మద్దిలేటి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, వాహన దారులు పాల్గొన్నారు.వారించడం. ముఖ్యంగా సుదూర ప్రాంతాల నుండి ప్రయాణించే వాహన డ్రైవర్లు అలసట, నిద్రాహార స్థితి లేదా ఇతర కారణాల వల్ల ప్రమాదాలకు గురయ్యే అవకాశాలు ఎక్కువగా ఉండటంతో, వారికి అప్రమత్తత కల్పించే దిశగా ఈ చర్యలు చేపడుతున్నారు.ఈసందర్భంగా పోలీస్ అధికారులు వాహనాలను నిలిపి, డ్రైవర్లకు ముఖం కడుక్కోవడానికి సదుపాయం కల్పిస్తూ, నిద్రను దూరం చేసుకుని జాగ్రత్తగా ప్రయాణం కొనసాగించాలనే సూచనలు అందిస్తున్నారు. అలాగే రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని అవగాహన కల్పిస్తున్నారు.

# మందుబాబులకు 'పెగ్గు' మరింత ఖరీదు!

పశ్చిమాసియాలోని యుద్ధ భయం భారత్‌లో మందుబాబుల పాలిట శాపంగా మారింది. ఇజ్రాయెల్-ఇరాన్ ఉద్రిక్తతల కారణంగా అంతర్జాతీయ సరఫరా గొలుసులో తలెత్తిన ఆటంకాలు మన దేశంలోని మద్యం బాటిళ్ల ధరలను పెంచేలా కనిపిస్తున్నాయి. ఇప్పటికిప్పుడు వీటి ధరలు పెరగకపోయినా సమీప భవిష్యత్తులో మద్యం మరింత ప్రియం కానుందని కొందరు భావిస్తున్నారు. మద్యం తయారీలో ముడిసరుకు కంటే ప్యాకేజింగ్ ఖర్చే ఇప్పుడు కంపెనీలకు భారంగా మారింది. దీనికి ప్రధాన కారణం సహజ వాయువు. మద్యం బాటిళ్లు తయారు చేసే గాజు ఫర్నేస్‌లను(కొలిమి) నిరంతరం మండించాలంటే గ్యాస్ తప్పనిసరి. బీర్ తయారీ ఖర్చులో ప్యాకేజింగ్ వాటా సుమారు 40% కాగా, స్పిరిట్స్ (విస్కీ, బ్రాండీ తదితరాలు)లో ఇది 20% వరకు ఉంటుంది. ప్రపంచంలోనే నాలుగో అతిపెద్ద సహజ వాయువు దిగుమతిదారు అయిన భారత్ తన అవసరాల కోసం 40% వరకు ఖతార్ పైనే ఆధారపడుతోంది. పశ్చిమ ఆసియాలో యుద్ధ వాతావరణం వల్ల గ్యాస్ సరఫరాకు ఆటంకం ఏర్పడితే అది నేరుగా గాజు బాటిళ్ల ఉత్పత్తిపై దెబ్బకొడుతుంది.

**ధరల పెరుగుదల ఎంత ఉండవచ్చు?**

ఇండియన్ మాల్ట్ విస్కీ అసోసియేషన్ (ఐఎండబ్ల్యూఏ) డైరెక్టర్ జనరల్ మేజర్ జనరల్ రాజేష్ చోప్రా అంచనా ప్రకారం, కేవలం గ్యాస్ ధరల వల్లే గాజు బాటిళ్ల ధర 15-20% పెరిగింది. దీనికి అదనంగా షిప్పింగ్ ఛార్జీలు తోడవ్వడంతో కంపెనీలు బ్రాండ్ల వారీగా 10-15% ధరల సవరణ కోరుతున్నాయి. ముఖ్యంగా ప్రీమియం సెగ్మెంట్లలో ఈ ప్రభావం తక్షణమే కనిపించనుంది.

# నా మౌనాన్ని ఓటమిగా భావించొద్దు

రాజ్యసభలో ఆమ్ ఆద్మీ పార్టీ ఉపనేత పదవి నుంచి తొలగించడంపై ఎంపీ రాఘవ్ చడ్డా స్పందించారు. ఈ వ్యవహారంపై తాను మౌనంగా ఉన్నానంటే దాని ఉద్దేశం ఓడిపోయినట్టు కాదన్నారు. ఈ మేరకు ఓ వీడియో సందేశాన్ని రాఘవ్ చడ్డా విడుదల చేశారు. పార్లమెంటులో తన గొంతు నొక్కేందుకు సొంత పార్టీయే ప్రయత్నించిందని మండిపడ్డారు. తనకు ఎప్పుడు అవకాశం లభించినా, ప్రజా సమస్యలనే ప్రస్తావించినట్లు చెప్పారు. ప్రజా సమస్యలను ఎత్తిచూపడం నేరమా అని ఆయన ప్రశ్నించారు. సభలో తనకు మాట్లాడే అవకాశం ఇవ్వొద్దని ఆప్ నాయకత్వం, రాజ్యసభ సెక్రటరీని కోరుతూ లేఖ రాయటం తనను విస్మయానికి గురిచేసిందన్నారు. సామాన్యులకు మేలు చేసే ఎన్నో అంశాలను తాను లేవనెత్తానన్న రాఘవ్ చడ్డా, దానివల్ల ఆమ్ ఆద్మీ పార్టీకి వచ్చిన నష్టం ఏమిటని నిలదీశారు. తాను ప్రజల పక్షాన ఉంటానని, వారికోసం ఎంత దూరమైనా వెళ్తానని రాఘవ్ చడ్డా స్పష్టం చేశారు. "పార్లమెంట్‌లో నాకు ఎప్పుడు మాట్లాడే అవకాశం లభించినా ప్రజా సమస్యలనే లేవనెత్తుతా. బహుశా నేను ప్రస్తావించే అంశాలను సభలో సాధారణంగా చర్చించరేమో. కానీ, ప్రజా సమస్యలను ఎత్తిచూపడం ఏమైనా నేరమా? నేనేమైనా తప్పు చేశానా? పార్లమెంట్‌లో నాకు మాట్లాడే అవకాశం ఇవ్వొద్దని మా పార్టీ స్వయంగా రాజ్యసభ సెక్రటరీకి చెప్పింది. అందుకే ఈ రోజు నేను ఈ ప్రశ్నలు అడగాల్సి వచ్చింది. ఎయిర్‌పోర్టుల్లో ఆహార ధరలు, టోల్ ప్లాజా దోపిడీ, గిగ్ వర్కర్ల సమస్యలు, టెలికాం కంపెనీల రీఛార్జ్ విధానాల సమస్యలను లేవనెత్తితే అది ఆమ్ ఆద్మీ పార్టీకే ప్రయోజనం కదా. దీని వల్ల పార్టీకి ఏం నష్టం జరుగుతోంది? ఎందుకు నన్ను మాట్లాడకుండా అడ్డుకుంటున్నారు? ఇలాంటి చర్యలతో నా గళాన్ని మీరు అణచివేయ గలరు. కాని, ఇది నా ఓటమి కాదు. ప్రజలు నా పక్షాన ఉన్నారు. వారికోసం ఎంత దూరమైనా వెళ్తాను. నేను నది లాంటి వాడిని. సమయం వచ్చినప్పుడు వరదలా విరుచుకు పడతా" మరోవైపు రాఘవ్ చడ్డా వ్యాఖ్యలపై ఆప్ స్పందించింది.

## అద్దం పగిలితే సత్యం మారదు! ఫిరోజ్ ఖాన్, సీనియర్ ఫ్రీలాన్స్ జర్నలిస్ట్



**తెలంగాణ రన్ న్యూస్** ప్రస్తుత డిజిటల్ యుగంలో భావప్రకటనా స్వేచ్ఛ ఒక కీలక దశలో నిలిచివుందని పలు అధ్యయనాలు సూచిస్తున్నాయి. ముఖ్యంగా 20232025 మధ్య కాలంలో సోషల్ మీడియా వినియోగం విస్తృతంగా పెరగడంతో పాటు, కంటెంట్ నియంత్రణ చర్యలు కూడా పెరిగినట్లు పబ్లిక్ డొమైన్‌లో అందుబాటులో ఉన్న డేటా తెలియజేస్తోంది. 2021లో అమల్లోకి వచ్చిన ఐటి నియమాల అనంతరం, 202324లో టేక్‌డౌన్ అభ్యర్థనల సంఖ్య పెరిగినట్లు నివేదికలు సూచిస్తున్నాయి. అయితే ఈ చర్యలు జాతీయ భద్రత, అపోహల నియంత్రణ, చట్టపరమైన బాధ్యతల అమలు కోసం అవసరమని అధికార వర్గాలు వివరిస్తున్నాయి. మరోవైపు, జర్నలిజం వర్గాలు విమర్శ స్వరాలపై ప్రభావం పడే అవకాశాన్ని ప్రస్తావిస్తున్నాయి. పత్రికా స్వేచ్ఛ ప్రజాస్వామ్యానికి మూలస్తంభమని భావిస్తే, నియంత్రణలు కూడా చట్టబద్ధ పరిమితుల్లో ఉండాల్సిన అవసరం ఉందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. జర్నలిజం 'క్లీన్ బౌల్డ్' అవుతోందా? ఐటి చట్టం 2000లోని సెక్షన్ 69ఏ ప్రకారం, ప్రభుత్వం నిర్దిష్ట పరిస్థితుల్లో కంటెంట్‌ను నిరోధించే అధికారాన్ని వినియోగిస్తోంది. పార్లమెంట్‌లో వివిధ సందర్భాల్లో వెల్లడించిన సమాచారం ప్రకారం, కొంత సంఖ్యలో యూనిఫామ్ రిసోర్స్ లోకేటర్ లు, సోషల్ మీడియా లింకులు బ్లాక్ చేయబడ్డాయి. 'సాఫ్ట్‌వేర్ ఫ్రీడమ్ లా సెంటర్' వంటి సంస్థలు గత కొన్నేళ్లలో బ్లాకింగ్ ఆదేశాల పెరుగుదలపై విశ్లేషణలు విడుదల చేశాయి. అధికార వర్గాలు ఈ చర్యలు దేశ భద్రత, చట్టపరమైన అవసరాల దృష్ట్యా తీసుకున్నవేనని చెబుతున్నాయి. అయితే డిజిటల్ మీడియా వర్గాలు అకౌంట్ నిలిపివేతలు, ఆదాయంపై ప్రభావం వంటి అంశాలను ప్రస్తావిస్తున్నాయి. కొన్ని సందర్భాల్లో చర్యల వివరాలు పూర్తిగా వెల్లడించకపోవడం పారదర్శకతపై ప్రశ్నలు లేవనెత్తుతోంది. ఈ నేపథ్యంలో నియంత్రణలు అవసరమా, లేక అవి మితిమీరుతున్నాయా అన్నది సమతుల్య చర్చకు అంశంగా మారింది. నవ్వు కూడా నియంత్రణలోకేనా? వ్యంగ్యం, హాస్యం వంటి కంటెంట్‌పై కూడా నియంత్రణ చర్యలు పెరుగుతున్నాయనే చర్చలు ఇటీవలి కాలంలో వినిపిస్తున్నాయి. కొన్ని సోషల్ మీడియా అకౌంట్‌లపై తీసుకున్న చర్యలు ఈ అంశాన్ని ముందుకు తెచ్చాయి. అధికార వర్గాలు ద్వేష ప్రసారం, అపోహల నియంత్రణ కోసం చర్యలు తీసుకుంటున్నామని చెబుతున్నాయి. మరోవైపు, కంటెంట్ క్రియేటర్లు మాత్రం 'సెల్ఫ్ సెన్సార్‌షిప్' పెరుగుతోందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మీడియా సంస్థలు విమర్శ స్వేచ్ఛను పరిరక్షించాల్సిన అవసరాన్ని పలు సందర్భాల్లో ప్రస్తావించాయి. హాస్యం, వ్యంగ్యం సమాజంలో లోపాలను ప్రతిబింబించే సాధనాలుగా పరిగణించబడతాయి. ఇవి పూర్తిగా నియంత్రణలోకి వెళ్తే సృజనాత్మకతపై ప్రభావం పడే అవకాశం ఉందని నిపుణులు సూచిస్తున్నారు. అదే సమయంలో బాధ్యతాయుత కంటెంట్ సృష్టి కూడా అంతే ముఖ్యమని గుర్తించాల్సిన అవసరం ఉంది. మీడియా స్వేచ్ఛపై 'లొల్లి'.. నిజమెంత? !భారత మీడియా స్వేచ్ఛపై 'రిపోర్టర్స్ విథౌట్ బోర్డర్స్' 2025 సూచీ, 31 మార్చి 2026 నాటి అంతర్జాతీయ నివేదికలు నియంత్రణల పై ప్రశ్నలు లేవనెత్తగా, ప్రభుత్వ వర్గాలు వీటిని తోసిపుచ్చాయి. రాజ్యాంగంలోని ఆర్టికల్ 19(1)(ఏ) కల్పించిన భావప్రకటన స్వేచ్ఛను కాపాడటంలో న్యాయవ్యవస్థ నిరంతరం కీలక పాత్ర పోషిస్తోంది. ముఖ్యంగా 2015 నాటి 'శ్రేయా సింఘాల్', 2017 'పుట్టస్వామి' తీర్పులు, 2023లో సుప్రీంకోర్టు వెలువరించిన ఆదేశాలు స్వేచ్ఛకు, గోప్యతా హక్కుకు రక్షణ కవచాలుగా నిలిచాయి. ప్రపంచంలోనే అతిపెద్ద డిజిటల్ వినియోగదారుల దేశంగా భారత్ ఎదుగుతున్న తరుణంలో, న్యాయపరమైన తీర్పులు ప్రజాస్వామ్య సమతుల్యతను కాపాడుతున్నాయి. చట్టబద్ధమైన నియంత్రణలు ఉన్నప్పటికీ, పౌరుల హక్కుల రక్షణకు పారదర్శక విధానాలు అవసరమని విశ్లేషకులు స్పష్టం చేస్తున్నారు. అంతర్జాతీయ వేదికలపై దేశ ప్రతిష్ఠను నిలపడంలో చెక్ అండ్ బ్యాలెన్స్ వ్యవస్థే ప్రధాన ఆధారం. ప్రజాస్వామ్యం మనందరి బాధ్యత ప్రజాస్వామ్యంలో స్వేచ్ఛ, బాధ్యత రెండూ సమానంగా ముఖ్యమైనవి. ప్రభుత్వం చట్టాల అమలులో పారదర్శకతను పాటించాలి. అదే సమయంలో మీడియా, డిజిటల్ కంటెంట్ సృష్టికర్తలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలి. విమర్శను అంగీకరించడం, దానిని సరిదిద్దుకునే అవకాశంగా చూడడం ప్రజాస్వామ్య బలాన్ని పెంచుతుంది. పౌరులు తమ హక్కులను తెలుసుకొని చైతన్యంతో స్పందించడం కూడా అంతే అవసరం. భిన్న అభిప్రాయాలకు స్థానం ఉండటం ఆరోగ్యకర సమాజానికి సూచిక. సత్యాన్ని ప్రతిబింబించే అద్దం పగిలినా, సత్యం మారదు. అది మరింత స్పష్టంగా కనిపించాలంటే స్వేచ్ఛా వాతావరణం అవసరం. భావి తరాలకు సమతుల్యమైన ప్రజాస్వామ్యాన్ని అందించడం మనందరి బాధ్యత.

## ఫీజు బకాయిలపై హైకోర్టు తీర్పు సరికాదు

పేద విద్యార్థులు చదువులకు తీవ్ర నష్టం

ప్రభుత్వ హామీలతో కళాశాలలో విద్యార్థులను చేర్చుకున్నారు



**తెలంగాణ రన్ న్యూస్** ఫీజుల కోసం విద్యార్థులను ఇబ్బందులకు గురి చేయడం సరికాదు ఏ ఐ ఎఫ్ డి ఏస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ గడ్డం నాగార్జున అఖిలభారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య(ఏ ఐ ఎఫ్ డి ఏస్) తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున పత్రిక ప్రకటన విడుదల చేయడం జరిగింది ఈ సందర్భంగా గడ్డం నాగార్జున మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర హైకోర్టు ఫీజు బకాలపై ఇచ్చిన తీర్పులో విద్యార్థుల నుండి వసూలు చేసుకుని ప్రభుత్వం ఇచ్చిన తర్వాత తిరిగి విద్యార్థులకు చెల్లించాలని తీర్పు సరైనది కాదని ఇది విద్యార్థుల చదువుల అభివృద్ధికి గొడ్డలిపెట్టాని హైకోర్టు తీర్పును పున:సమిక్ష చేయాలని అఖిలభారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య(ఏ ఐ ఎఫ్ డి ఏస్) తెలంగాణ రాష్ట్ర కమిటీ కోరుతున్నది ప్రైవేటు కళాశాలలు ప్రభుత్వం ప్రకటించిన ఫీజు పథకం అమలు చేస్తామని అంగీకారాన్ని తెలిపి విద్యార్థులను చేర్చుకున్నారని అలాంటిది ప్రైవేటు యజమాన్యాల బకాయిలను చెల్లించకుండా నిర్లక్ష్యం చేస్తున్న ప్రభుత్వానికి ఆదేశాలు ఇవ్వకుండా విద్యార్థుల నుండి వసూలు చేసుకోండి అనే తీర్పు సరైనది కాదు అ అణగారిన వర్గాల నుండి ఇప్పుడే ఉన్నత విద్యలోకి వస్తున్న ప్రధానంగా ఈ ఫీజులు పొందే వారు పేద విద్యార్థులు వారిలో రాష్ట్రంలో 14 లక్షల మంది ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థులే ఈ పథకం కింద లబ్ధి పొందుతున్నారని వారు ఈ తీర్పు వలన మరింత ఇబ్బందులకు గురి అవుతారని ఇప్పటికే రాష్ట్రంలో ప్రైవేటు యజమాన్యాలు ఫీజు బకాయిలు రావడంలేదని పేద విద్యార్థుల సర్టిఫికెట్స్ ఇవ్వకుండా వేధింపులకు గురి చేస్తున్నారని దీనివల్ల గతంలో విద్యార్థులు ఆత్మహత్యలు కూడా చేసుకున్నారని వారు అన్నారు ప్రభుత్వం తక్షణమే రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్స్ విడుదల చేసి సమస్య పరిష్కారానికి కృషి చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్నిఏ ఐ ఎఫ్ డి ఏస్ డిమాండ్ చేస్తుంది. హైకోర్టు తీర్పును పున: సమీక్షించి ప్రభుత్వానికి తక్షణమే ఫీజు విడుదల కోసం ఆదేశాలు ఇవ్వాలని కోరుతుంది

## రుద్రవరం పీహెచ్సీలో మెడికల్ ఆఫీసర్ ఇష్టారాజ్యం

రోజుల తరబడి విధులకు గైర్హాజరు




**రన్ న్యూస్ రుద్రవరం/నంద్యాల జిల్లా ప్రతినిధి** నంద్యాల జిల్లా రుద్రవరం మండలంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సేవలు బాగా దెబ్బతిన్నాయి. పీహెచ్సీలో విధులు నిర్వర్తిస్తున్న మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రావణి ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. సమాచారం ప్రకారం, ఆమె నెలలో కేవలం ఆరు లేదా ఏడు సార్లు మాత్రమే ఆస్పత్రికి వచ్చి, రిజిస్టర్లలో ఒకేసారి సంతకాలు చేస్తారని స్థానికులు ఆరోపిస్తున్నారు. దీని కారణంగా పీహెచ్సీ పరిధిలో రోగులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రత్యేకంగా అత్యవసర పరిస్థితుల్లో కూడా ఆస్పత్రిలో డాక్టర్ లేకపోవడంతో బాధితులు ప్రైవేట్ ఆస్పత్రులను ఆశ్రయిస్తున్నారు. స్టాఫ్ నర్సులే చికిత్సలు నిర్వహించే పరిస్థితి రావడం వల్ల వైద్య సేవల నాణ్యత దెబ్బతినడమే కాకుండా, రోగుల ప్రాణాలకు ప్రమాదం ఏర్పడుతోందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాల్‌డ్యూటీలు నిర్వర్తించకపోవడం, సమయపాలన పాటించకపోవడం వల్ల ప్రభుత్వ వైద్య రంగంపై ప్రజల్లో నమ్మకం తగ్గిపోతోందని వారు వ్యాఖ్యానిస్తున్నారు. ప్రభుత్వం నుంచి భారీ వేతనాలు తీసుకుంటూ విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న వైద్యులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. బయోమెట్రిక్ హాజరు యంత్రం డాక్టర్ నియంత్రణలో ఉండటంతో ఇంటి నుంచే హాజరు వేసుకునే పరిస్థితి కొనసాగుతోందని పలువురు ఆరోపిస్తున్నారు. పైస్థాయి అధికారులు తక్షణమే జోక్యం చేసుకుని రుద్రవరం పీహెచ్సీలో పరిస్థితిని సరిదిద్దాలని, ప్రజలకు సరైన వైద్యసేవలు అందేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## 32వ డివిజన్ ప్రజా సమస్యలపై

గ్రామ సభ వినతిపత్రం

(ప్రజావాణిలో సమర్పించిన వినతిపత్రంపై ఇప్పటివరకు చర్యలు లేకపోవడంతో రిమైండర్‌గా గ్రామ సభలో మళ్లీ సమర్పణ)




**కరీమాబాద్ రన్ న్యూస్** 32వ డివిజన్ కార్పోరేటర్ సంబంధిత ప్రభుత్వ అధికారులకు, గ్రామ సభ 32వ డివిజన్ 32వ డివిజన్‌లోని ప్రజా సమస్యలపై తక్షణ చర్యలు కోరుతూ వినతిపత్రం మహోదయా మహోదయ, నేను నాగేష్ ఐతం, 32వ డివిజన్ ప్రజల తరఫున మా ప్రాంతంలో ఉన్న ప్రధాన సమస్యలను మీ దృష్టికి తీసుకువస్తున్నాను.ఇప్పటికే ప్రజావాణి ద్వారా వినతిపత్రం సమర్పించినప్పటికీ ప్పటివరకు తగిన చర్యలు కనిపించకపోవడంతో ఈ గ్రామ సభలో మరోసారి రిమైండర్‌గా సమర్పిస్తున్నాను. మా డివిజన్‌లో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు: 1) వరద నష్టపరిహారం: తుఫాను వల్ల నష్టపోయిన కుటుంబాలకు ప్రకటించిన నష్టపరిహారం ఇప్పటికీ అందలేదు. వెంటనే చెల్లింపులు చేయాలి. 15000 రూపాయలు 2) డ్రైనేజీ సమస్య: లోతట్టు ప్రాంతాల్లో డ్రైనేజీ సరిగా లేక వర్షాకాలంలో ఇళ్లలోకి నీరు చేరుతోంది. శాశ్వత పరిష్కారం చేపట్టాలి. 3) పెన్షన్ & రేషన్ సమస్యలు: అర్హులైన వారికి పెన్షన్లు, రేషన్ కార్డులు అందడం లేదు. తక్షణ చర్యలు తీసుకోవాలి. 4) ఇందిరమ్మ డబుల్ బెడ్రూమ్ ఇండ్లు: అర్హులైన పేదలకు ఇళ్ల మంజూరులో జాప్యం జరుగుతోంది. దీనిని వేగవంతం చేయాలి.5) కుక్కలు, కోతులు, దోమల బెడద: ప్రజల భద్రతకు ఇబ్బంది కలుగుతోంది. వెంటనే నియంత్రణ చర్యలు చేపట్టాలి. పై సమస్యలపై తక్షణ చర్యలు తీసుకుని సంబంధిత శాఖల ద్వారా పరిష్కారం చేయవలసిందిగా మనవి. నాగేష్ ఐతం 32వ డివిజన్

## ముక్కోటి దేవతల నిలయం గోమాత...

బి వాసవీ క్షేత్రంలోని గోశాలలో పుంగనూరు నానో ఆవులు



**వరంగల్ సిటీ, రన్ న్యూస్** ముక్కోటి దేవతల నిలయం గోమాత... అలాంటి గోమాతను పూజిస్తే సకల దేవతలను పూజించిన పుణ్యఫలం లభిస్తుంది. శాస్త్ర ప్రకారం మన భారతీయులు గృహ ప్రవేశాలు, వివాహ వేడుకలు, ఇత్యాది పూజా కార్యక్రమాల్లో గోమాతకు పూజలు చేస్తూ, గో ప్రదక్షిణలు చేస్తూ మన సనాతన హైందవ సాంప్రదాయాలను నేటికీ పాటిస్తూ పరిరక్షిస్తున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో వివాహాలు, గృహ ప్రవేశాలకు గోపూజలు, ప్రదక్షిణల కోసం నిత్యం ఆవులను అద్దె చెల్లిస్తూ దూర ప్రాంతాలకు కష్టంగా తరలిస్తూ తిరిగి యథా స్థానానికి తరలించడం ఆనవాయితీగా వస్తోంది. ఇది గమనించిన వాసవిమాత చారిటబుల్ ట్రస్ట్ వారు ఒక అడుగు ముందుకేసి ఏ ప్రాంతానికైనా సునాయాసంగా తరలించేలా 2 పుంగనూరు నానో ఆవులను కొనుగోలు చేశారు. అందరికీ గోమాత ఆశీస్సులు : గోమాత ఆశీస్సులు అందరికీ అందాలనే సత్సంకల్పంతో పుంగనూరు ఆవులను రాజమండ్రి సమీపంలోని రామవరం గ్రామంలో కొనుగోలు చేసి హన్మకొండ ములుగు రోడ్డులోని వాసవి క్షేత్రంలో ఉంచినట్లు వాసవిమాత చారిటబుల్ ట్రస్ట్ కార్యదర్శి అంచూరి శ్రీనివాస్ తెలిపారు. వీటి ఎత్తు 24 అంగుళాలు మాత్రమే ఉండటం వల్ల వివాహ, గృహప్రవేశ వేడుకలకు శుభ కార్యాలకు వీటిని సునాయాసంగా తరలించవచ్చని ఆయన తెలిపారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఎవరైనా శుభ కార్యాలకు, పూజలకు గోమాత కావలసిన వారు 9849549468 నెంబర్ లో తమను సంప్రదించాలని అంచూరి శ్రీనివాస్ సూచించారు.

## చర్చిలో గుడ్ ఫ్రైడే సంబరాలు.




**రన్ న్యూస్ :వరంగల్. ప్రతినిధి. నల్ల. మహేష్.** వరంగల్ నగరంలోని,19వ, డివిజన్ లో ఉన్నటువంటి, బాపిస్ట్ చర్చి లో ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు జరిగినవి. ఈ సందర్భంగా సిలువ పై ఏడు మాటలు పలికిన సభ్యులు, పోలేపక స్రవంతి, పోలేపక ప్రసాద్, పోలేపక విల్సన్, కొమ్ము జయాకర్, పోలేపక సీతయ్య లింగాల విక్టర్, కొమ్ము అనురాధ రాజు పాల్గొని ప్రార్థనలు చేయడం జరిగింది. ఈ కార్యాక్రమంలో, పాస్టర్, రేవడెండ్ డా "కరుణ్ శ్రవణ్, సంఘ అధ్యక్షులు, కొమ్ము రాజు, స్టాండింగ్ కమిటీ పెద్దలు, సంఘాస్తులు, అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

## ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్




**రన్ న్యూస్ నంద్యాల జిల్లా ప్రతినిధి** నంద్యాల ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ & మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివ ఎన్ఎండి ఫరూక్ ఈరోజు నంద్యాల తెలుగుదేశం పార్టీ కార్యాలయం (రాజ్ టాకీస్) నందు నిర్వహించిన "ప్రజా దర్బార్" కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకునే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన ఈ వేదిక ద్వారా పలువురు తమ సమస్యలను మంత్రి ఫరూక్ గారి దృష్టికి తీసుకువచ్చారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి మంత్రి ఫరూక్ స్వయంగా అర్జీలనుస్వీకరించారు.ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారంలో ఎటువంటి జాప్యం ఉండకూడదని స్పష్టం చేశారు. ఆయన తక్షణమే ఆయా సమస్యలకు సంబంధించిన శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగింది. నంద్యాల నియోజకవర్గ ప్రజలకు మెరుగైన సేవలు అందించడానికి ప్రభుత్వం తరఫున, తెలుగుదేశం పార్టీ తరఫున నిరంతరం కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు.

## ఉచిత కుట్టు మిషిన్ శిక్షణ కేంద్రం ప్రారంభం.



**రన్ న్యూస్ :వరంగల్. ప్రతినిధి. నల్ల. మహేష్.** రోటరీ క్లబ్ వరంగల్ సెంట్రల్ సౌజన్యంతో ,ఉచిత కుట్టు శిక్షణ కేంద్రం, ఉదయం 10 గంటలకు,కొత్తవాడ పద్మశాలి ఫంక్షన్ హాల్,దగ్గర చిప్ప వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో, ఏర్పాటు చేసిన ఈ శిక్షణ కేంద్రానికి ముఖ్య అతిథులుగా మంత్రివర్యులు శ్రీమతి కొండ సురేఖ, విచ్చేసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా కొండా సురేఖ మాట్లాడుతూ, ఇంత చక్కటి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన చిప్ప వెంకటేశ్వర్లను అభినందించడం జరిగింది. మహిళలు ఈ కట్టు శిక్షణ లో నైపుణ్యం పెంచుకొని, ముందుకు వెళ్తే టెక్స్టైల్ పార్క్ లో ఉపాధి అవకాశాలు దొరుకుతాయి అని అందుకు తన వంతు సహకారం అందిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. రోటరీ క్లబ్ పెద్దలు సమాజానికి ఉపయోగపడే ఇలాంటి అనేక కార్యక్రమాలు చేపట్టి పేదలకు సహాయం చెయ్యాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, గోపాల నవీన్ రాజ్, మీసాల ప్రకాష్, వరంగల్ రోటరీ క్లబ్ సెంట్రల్ అధ్యక్షులు,మదూరి గణేష్,సెక్రటరీ, పొన్న హరినాథ్, జూలూరు కృష్ణమూర్తి, ప్రాజెక్ట్ డైరెక్టర్, బేతి అశోక్ బాబు, రత్నాకర్, వినయ్,కిరణ్,వేణు, కోశాధికారి కుమార్ ప్రసాద్, డివిజన్ అధ్యక్షులు, దామెర రాజ్ కమల్, గౌండ శ్రీనివాస్, అమ్జద్, నంబి మురళి, ఎస్. కే.హైదర్, గౌండ రాజు, కలకోట భాస్కరాచారి, పిండి శ్రీను, అంకం సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన గృహప్రవేశానికి హాజరైన మాజీ ఎంపీపీ జక్క అశోక్ .



**రన్ న్యూస్ చెన్నారావుపేట ప్రతినిధి మన్యం వీరేందర్ రెడ్డి ఏప్రిల్ 3.** వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం జల్లి గ్రామంలో మర్రి సురేష్ కల్పన ల నూతన గృహప్రవేశానికి విచ్చేసిన చెన్నారావుపేట బిఆర్ఎస్ మండల ఎన్నికల కన్వీనర్ జక్క అశోక్ సర్పంచ్ యాట సుధాకర్ ఉప సర్పంచ్ మెరుగు బాబు వార్డు మెంబర్స్ తదితరులు ఈ గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## చెరువుల పునరుద్ధరీకరణకు ప్రత్యేక కార్యాచరణ రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మంత్రి వర్యులు కొండా సురేఖ

చిన్న వడ్డేపల్లి చెరువు,ఉర్సు రంగసముద్రం చెరువులలో పూడికతీత పనులకు శంకుస్థాపనలు చేసిన మంత్రి.....

మరో 5 పథకాలకు ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టారని మంత్రి కితాబు....



**03 ఏప్రిల్ 2026: రన్ న్యూస్** నగరం లో చెరువుల పునరుద్ధరీకరణకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టినట్లు రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మంత్రి వర్యులు కొండా సురేఖ తెలిపారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమం లో భాగం గా వరంగల్ (తూర్పు)నియోజక వర్గ పరిధి లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి మంత్రి ముఖ్య అతిథిగా హాజరై పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు నిర్వహించారు. ఈ సందర్భం గా మంత్రి మాట్లాడుతూపట్టణాల్లో చెరువుల పరిరక్షణ, పునరుద్ధరణకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. అమృత్ 2.0.పథకం లో చెరువుల పునరుద్ధరీకరణ లో భాగం గా రూ.6 కోట్ల వ్యయం తో నగర పరిధిలోని చిన్న వడ్డేపల్లి చెరువు. ఉర్సు రంగసముద్రం చెరువులలో పునర్జీవన, అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయడం జరిగిందని, చెరువుల అభివృద్ధి ద్వారా భూగర్భ జలాల పెరుగుదలతో పాటు పర్యావరణ పరిరక్షణ, నగర సౌందర్యం మెరుగుపడుతుందని పేర్కొన్నారు. కార్యక్రమం లో భాగం గా అట్టి పనులను చేపట్టి జలాశయాలను శుభ్రం చేసి ట్యాంక్ బండ్ తరహాలో తీర్చి దిద్దడం జరుగుతుందని అన్నారు. ఉర్సు రంగ సముద్రం చెరువు వద్ద నిర్మాణం చేపట్టడానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని, ఈ చెరువుతో పాటు దేశాయి పేట చెరువు కు నిధులు మంజూరు చేయడం జరిగిందని సాధ్యమైనంత త్వరలో అట్టి పనులను పూర్తి చేసి ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించడం జరుగుతుందని అన్నారు. వివిధ రకాల అభివృద్ధి పనులకు ఇప్పటికే నిధులు మంజూరు ఇవ్వడం జరిగిందని కొన్ని పురోగతి లో కొనసాగుతున్నాయని, కొన్ని పనులకు శంకుస్థాపన చేయాల్సి ఉందని అన్నారు. వివిధ డివిజన్ లలో పనులు పురోగతి దశలో కొనసాగుతున్నాయని వివిధ రకాల అభివృద్ధి పనులను చేపట్టాలని ప్రజల నుండి విజ్ఞప్తులు రాక ముందే అట్టి పనుల జాబితాను ముందస్తుగా సేకరించుకొని మేయర్ కమిషనర్ కలెక్టర్ ల సమన్వయంతో అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకు వెళ్తున్నామని అన్నారు. ముఖ్యమంత్రి 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా 5 గ్యారంటీలను తీసుకోవడం జరిగిందని, ఇంటర్మీడియట్ స్థాయి పిల్లలకు మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయడం అలాగే సి ఎం బ్రేక్ ఫాస్ట్ కార్యక్రమాన్ని చేపట్టడం ప్రజలకు రూ. 5 లక్షల ఉచిత జీవిత బీమా సౌకర్యాన్ని కల్పించడం జరిగిందని టెక్స్ టైల్ పార్క్ ఈ ప్రాంతంలో ఉండడం వల్ల ఇందుకోసం ఈ ప్రాంత మహిళలకు కుట్టు మిషన్ లో శిక్షణను అందజేయడం జరుగుతుందని, టెక్స్ టైల్ పార్కులో రాబోయే కొత్త కంపెనీలలో మహిళలకు కుట్టు మిషన్ యందు శిక్షణ పొందిన వారికి ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందని, ఇందుకోసం వారికి శిక్షణ ఇవ్వడానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కు సూచించడం జరిగిందని అన్నారు. అధునాతన సాంకేతిక తో పనిచేసే కుట్టు మిషన్ల పై శిక్షణను అందజేయడం వల్ల ఈ శిక్షణ వారికి భవిష్యత్తులో ఆదాయ వనరుగా మారుతుందని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. నగర మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ, చెరువుల పునరుద్ధరణతో నగరంలో పర్యావరణ సమతుల్యత కాపాడబడటమే కాకుండా ప్రజలకు శుభ్రమైన వాతావరణం అందుబాటులోకి వస్తుందని తెలిపారు. ఈ పనులు నగరాభివృద్ధికి దోహదపడతాయని ఆమె అన్నారు. ఈ కార్యక్రమం లో నగర మేయర్ గుండు సుధారాణి వరంగల్ హన్మకొండ జిల్లా ల కలెక్టర్ లు డా.సత్య శారద, చాహత్ బాజ్ పాయ్ కార్పొరేటర్ లు సురేష్ జోషి మరుపల్ల రవి, అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 4న మేజర్ పంచాయతీ మార్కెట్ వేలం పాటలు.



**రన్ న్యూస్ రుద్రవరం/నంద్యాల జిల్లా ప్రతినిధి** రుద్రవరం మేజర్ పంచాయతీ మార్కెట్ వేలం పాటలు ఏప్రిల్ 4న 1వ సచివాలయంలో శనివారం నిర్వహిస్తున్నట్లు ఇంచార్జి ఈవో వడ్డె రామకృష్ణ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ డివిజనల్ పంచాయతీరాజ్ అధికారి రాంబాబు ఆదేశాల మేరకు మార్కెట్ వేలంపాటలను నిర్వహిస్తున్నామన్నారు. వారం సంత మార్కెట్ కు రూ1 లక్ష రూపాయలు, దినసరి మార్కెట్కు రూ 50,000 చొప్పున డిపాజిట్ చెల్లించి వేలంపాటల్లో పాల్గొనవచ్చునారు. వేలం పాటలు అధికారుల ఆదేశాల అనుసారము నిబంధనల ప్రకారం నిర్వహిస్తామన్నారు.

## విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న డాక్టర్



**రన్ న్యూస్ రుద్రవరం/నంద్యాల జిల్లా ప్రతినిధి** నంద్యాల జిల్లా రుద్రవరం మండలంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సేవలు దారుణంగాదెబ్బతిన్నాయని, ఇక్కడ విధులు నిర్వర్తిస్తున్న మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రావణి తన ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల ప్రత్యేక అధికారి అబ్దుల్ రహమాన్ ఆస్పత్రిని ఆకస్మికంగా తనిఖీ చేయగా, ఆ సమయంలో డాక్టర్ విధుల్లో లేకపోవడాన్ని ఆయన గుర్తించారు. కేవలం ఒక ఆయా మరియు నర్సు మాత్రమే అందుబాటులో ఉన్నారని, రోజుకు సుమారు 70 మంది రోగులు వస్తున్నా డాక్టర్లు అందుబాటులో లేకపోవడంపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. డాక్టర్ శ్రావణి నెలకు కేవలం ఐదారు రోజులు మాత్రమే ఆస్పత్రికి వస్తూ, రిజిస్టర్లలో మాత్రం ఒకేసారి సంతకాలు చేస్తున్నారని, బయోమెట్రిక్ హాజరు యంత్రాన్ని తన నియంత్రణలో ఉంచుకుని ఇంటి నుంచే హాజరు వేసుకుంటున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. 24/7 అందుబాటులో ఉండాల్సిన ఇద్దరు డాక్టర్లు విధులకు గైర్హాజరు కావడంతో అత్యవసర పరిస్థితుల్లో రోగులు ప్రైవేట్ ఆస్పత్రులను ఆశ్రయించాల్సి వస్తోందని, దీనిపై పూర్తిస్థాయి విచారణ జరిపి జిల్లా కలెక్టర్ కు నివేదిక సమర్పిస్తామని అబ్దుల్ రహమాన్ స్పష్టం చేశారు. ప్రభుత్వం నుంచి భారీ వేతనాలు తీసుకుంటూ విధులను నిర్లక్ష్యం చేస్తున్న సదరు వైద్యురాలిపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని రుద్రవరం మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## ఐఎంఏ ఆధ్వర్యంలో అమరావతి చట్టబద్ధతపై వేడుకలు

కేక్ కట్ చేసి వేడుకల్లో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు

అమరావతి రాజధానిగా చట్టబద్ధత కల్పించడం చారిత్రాత్మకం: మంత్రి ఫరూక్




**రన్ న్యూస్ నంద్యాల జిల్లా ప్రతినిధి** ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతి కి పార్లమెంటులో చట్టబద్ధత చేసిన సందర్భంగా శుక్రవారం నంద్యాల ఐఎంఏ ఆధ్వర్యంలో రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ కార్యాలయంలో వేడుకలు నిర్వహించారు. మంత్రి ఫరూక్ వైద్యులతో కలిసి కేక్ కట్ చేశారు. ఐఎంఏ వైద్యులు మంత్రి ఫరూక్ ను సత్కరించారు.ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ కు అమరావతి రాజధానిగా పార్లమెంటులో చట్టబద్ధత కల్పించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. రాజధాని అమరావతిని ప్రపంచ స్థాయి నగరంగా తీర్చిదిద్దడంతోపాటు రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేయడానికి కూటమి ప్రభుత్వం కంకణం కట్టుకుందని స్పష్టం చేశారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు అనుకూలమైన ప్రదేశంలో అమరావతి మహా నగరాన్ని నిర్మించడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పూనుకోవడం ఆయన దార్శనికతకు నిదర్శనంగా నిలుస్తుందని అన్నారు. ఐఎంఏ వైద్యులు అమరావతి రాజధాని విషయంలో మద్దతు పలుకుతూ హర్షం వ్యక్తం చేయడం అభినందనీయమన్నారు.ఐఎంఏ జాతీయ కేంద్ర కమిటీ సభ్యులు, రాష్ట్ర ఐఎంఏ మాజీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐఎంఏ యాక్షన్ కమిటీ చైర్మన్ డాక్టర్ రవి కృష్ణ, బిజెపి నాయకులు డాక్టర్ ఇంటి ఆదినారాయణ, శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం కమిటీ చైర్మన్ డాక్టర్ అనిల్ కుమార్, ఐఎంఏ నంద్యాల మహిళా విభాగం కార్యదర్శి డాక్టర్ సునీత మాట్లాడుతూ ఏప్రిల్ 2 వ తేదీ ఆంధ్రప్రదేశ్ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగిన చారిత్రాత్మక రోజుగా కలకాలం నిలిచిపోతుందని, ఆ దిశలో కృషిచేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, సహకరించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ లకు,పార్లమెంటులో చట్టబద్ధత కల్పించడానికి సహకరించిన ప్రధాని నరేంద్ర మోడీకి, పార్లమెంటులో మద్దతు తెలిపిన రాజకీయ పక్షాలన్నిటికీ వైద్యుల తరఫున ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐఎంఏ వైద్యులు డాక్టర్ రవి కృష్ణ, డాక్టర్ ఇంటి ఆదినారాయణ, డాక్టర్ మధుసూదన రెడ్డి, డాక్టర్ అనిల్ కుమార్ ,డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ మహమ్మద్ రఫీ, డాక్టర్ పనిల్ కుమార్, మహిళా వైద్య విభాగం ప్రతినిధులు డాక్టర్ సునీత, డాక్టర్ హరిత, డాక్టర్ మల్లీశ్వరి, డాక్టర్ లలిత,డాక్టర్ ధనలక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి దంపతులు.



**రన్ న్యూస్ చెన్నారావుపేట ప్రతినిధి మన్యం వీరేందర్ రెడ్డి ఏప్రిల్ 3** వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ఖాదర్ పేట గ్రామ టిఆర్ఎస్ పార్టీ నాయకులు చెవ్వ రజిత -రవి యాదవ్ కుమారునీ వివాహ రిసెప్షన్ కార్యక్రమానికి హాజరై నూతన దంపతులను ఆశీర్వదించిన నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి దంపతులు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ & మండల ఎన్నికల కన్వీనర్, మండల పార్టీ నాయకులు, మాజీ సర్పంచ్, వార్డు సభ్యులు, యూత్ నాయకులు, గ్రామ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## గోవిందా రాజుల గుట్ట రాథోస్తవలు.



**రన్ న్యూస్ :వరంగల్. ప్రతినిధి. నల్ల. మహేష్.** చరిత్రకు నిలయమైన శ్రీ గోవిందరాజ స్వామి రథోత్సవం రెండో రోజు దుర్గేశ్వర స్వామి ఆలయం మీదుగా పిన్న వారి వీధి చిన్న కోనేల ఎల్లం బజారు నుండి సాయంత్రం వరకు మెయిన్ రోడ్డు సత్య హాస్పిటల్ వరకు చేరుకోనుంది, ఆలయ కార్యనిర్వాహన అధికారి అద్దంకి నాగేశ్వరరావు ముదిరాజు రథసారథి చింతాకుల సునీల్ పర్యవేక్షణలో వైభవంగా పురవీధుల గుండా స్వామి వారి రథ యాత్ర కొనసాగుతుంది, స్థానిక కార్పొరేటర్ గందే కల్పనా నవీన్ లు స్వామివారికి వస్త్రాలు సమర్పించి పాదయాత్రలో పాల్గొన్న ముదిరాజులకు అర్చక స్వాములకు కండువాలు కప్పి సత్కరించారు, కార్పొరేటర్ అనిల్ కుమార్ మాట్లాడుతూ శ్రీ గోవింద ల రదయాత్రలో ఎంతో విశేషం ఉందని అన్నారు, పూర్వం నుండే సకల కులాల వారిని సంఘటిత చేయడంలో స్వామివారి రథయాత్ర అద్భుతం అని పేర్కొన్నారు, వడ్రంగి వారు రథానికి మరమ్మత్తులు చేస్తారు ,పద్మశాలీలు నూతన వస్త్రాలు, మేర వాళ్లు కుడుతారు, కుమ్మరి వారు కొత్త కొండలతో దృష్టి అన్నం వండుతారు, రజకులు దృష్టి తీస్తారు, మున్నూరు కాపులు రథానికి తాడులు కడతారు, కురుమలు పూలదండలు తెస్తారు ,మాదిగలు డప్పు మోతలు మోగిస్తారు, కుమ్మరి వారు రథచక్రాల బిగింపు చేస్తారు, ముదిరాజులు రథసారదులుగా ముందుండి పురవీధుల మీదగా ఊరేగింపు చేస్తారు, ఇట్టి కార్యక్రమంలో ముదిరాజ్ రథసారథులు పద్మ శ్రీనివాస్, మహేష్ వలసకూరి గోపి యాట వీర ప్రతాప్, గుంద్ర చందర్, గణేష్ ,నర్ర రాజేష్, శివ, పొన్నాల వేణు, నరహరి బాలు, కూరాకుల అరుణ్, నవీన్, మాధవ్, శశిధర్, బబ్లు సంగినేని దేవేందర్, శివ, చెమ్మలసాగర్ ,వెంకట్, బల్సుకురి రాజేందర్, కిరణ్, అఖిల్, కేశవ్, చింతాకుల రాజకృష్ణ, భీష్ కుమార్, జేట్టబోయిన రమేష్, ప్రభాకర్, కిరణ్, సన్నీ, యాట, రాకేష్, ఉమేష్, తదితరులు మరియు చాత్తాద శ్రీ వైష్ణవ అర్చక బృందం గోవిందరాజస్వామి ఆలయం వారు పాల్గొన్నారు.

## గుంజేడు అభయారణ్యంలో ఫోటోలను హార్ట్ తీస్తున్న తోటి పాత్రికేయ మిత్రుని ఎంకరేజ్ చేసిన సీనియర్ పాత్రికేయులు మన్యం వీరేందర్ రెడ్డి.



**రన్ న్యూస్ చెన్నారావుపేట ప్రతినిధి మన్యం వీరేందర్ రెడ్డి ఏప్రిల్ 3.** వరంగల్ జిల్లా పాకాల అభయారణ్యం గూడూరు డివిజన్లో గుంజేడు వద్ద అభయ అరణ్యంలో రోడ్డు ప్రక్కన ఉన్న స్థూపాలపై అడవి జంతువుల ఫోటోలను తీస్తున్న కొత్తగూడ నవ తెలంగాణ రిపోర్టర్ తాటి సుదర్శన్ గీసిన సింహం ఫోటోలు చూసి ఆయనను అభినందించిన సీనియర్ పాత్రికేయులు మన్యం వీరేందర్ రెడ్డి. కూససుదర్శన్, గూడపు అమరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లు ప్రారంభించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి.

పేదోడి కల నెరవేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం.

హర్షం వ్యక్తం చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు.



**రన్ న్యూస్ చెన్నారావుపేట ప్రతినిధి మన్యం వీరేందర్ రెడ్డి ఏప్రిల్ 3.** చెన్నారావుపేట మండలం ఝల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారుడు మర్రి సురేష్ ఇళ్లు పూర్తి అయి ఈ రోజున గృహప్రవేశం లో భాగంగా నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని కొబ్బరి కాయ కొట్టి రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదోడి కళని నేడు ఇందిరమ్మ రాజ్యం కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేస్తుందని పల్లెల్లో ఇందిరమ్మ ఇండ్ల పండుగ సంబరాలు జరుగుతున్నాయని అన్నారు.ఇందిరమ్మ ఇండ్లతో పేదోడి కల సాకారం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు.ఈ కార్యక్రమంలోకిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు దేవేందర్ రావు, టిపిసిసి మెంబర్ రంజిత్ రెడ్డి, పడిదల నవీన్ రావు, మాజీ ఎంపీపీ కేతిడి వీరారెడ్డి, బండి రమేష్, కేతిడి రవీందర్ రెడ్డి,కుర్ర వెంకటేశ్వర్లు, బదావత్ రాజు, కొర్ర శివ,కాట శ్రీనివాస్, బిట్ల శ్రీనివాస్, బోడ కిషన్, వీరస్వామి, అంబాల శ్రీనివాస్,ఇరుకల శ్రీనివాస్, అంబాల రవి, జక్కా రవి, కొంకల వీరభద్ర స్వామి, చీకటి రాజశేఖర్, పులి వీరస్వామి, కేతిడి రాంరెడ్డి, వల్లజి మహేందర్, మెండే విజేందర్, రాధారాపు కృష్ణ, నాంపల్లి రవీందర్,జరుపుల స్వామి, బాబు పాషా, యాకుబ్ పాషా, షర్ఫిదిన్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## చిన్ననాటి స్నేహితురాలికి చేయూత.



**రన్ న్యూస్ చెన్నారావుపేట ప్రతినిధి మన్యం వీరేందర్ రెడ్డి ఏప్రిల్ 3.**నర్సంపేట డివిజన్ చెన్నారావుపేట గ్రామంలో ఇటీవల కాలంలో కోరే రజిత తన భర్త శ్రీనివాస్ ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేక గడ్డి మందు తాగి చనిపోవడం జరిగింది.ఈ విషయం తెలుసుకున్న తన చిన్ననాటి స్నేహితులు 2006 - 2007 పదవ తరగతి చదివిన మిత్రబృందం అందరూ తమ తమ వంతుగా అందరూ కలిసి 25,500 రూపాయలు ఆర్థిక సహాయం చేశారు.రజిత కు ఇద్దరు పిల్లలు ఒక కుమారుడు కుమార్తె పదవ తరగతి పూర్తికాగా పై చదువుల నిమిత్తం మిత్ర బృందం ఆదుకుంటామని చెప్పి మనోధైర్యాన్ని నింపారు ఈ కార్యక్రమంలో మాదాసి రమేష్ ,సింగారపు సునీల్ ,మంద విక్రం,నాగరాజు,షేక్ ఇమామ్,గొట్టే రాజేందర్ ,దామోదర చారి,రజిని, శిరీష ,స్వరూప, రజిత, నాగవేణి ,రమ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ పరిధిలోని ముద్దనూరు రోడ్డు రోజా టవర్స్ దగ్గర

" డ్రీమ్ క్రికెట్ అకాడమీని " మాజీ ఎమ్మెల్సీ దేవగుడి నారాయణరెడ్డి ప్రారంభించారు.



**రన్ న్యూస్ జమ్మలమడుగు/కడప జిల్లా ప్రతినిధి** జమ్మలమడుగు మున్సిపల్ పరిధిలోని ముద్దనూరు రోడ్డు రోజా టవర్స్ దగ్గర డ్రీమ్ క్రికెట్ అకాడమీని మాజీ ఎమ్మెల్సీ దేవగుడి నారాయణరెడ్డి రిబ్బన్ కట్ చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ నారాయణరెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థుల్లో అద్భుతమైన క్రీడా ప్రతిభ దాగి ఉందని, దానిని వెలికితీయడమే ఈ అకాడమీ లక్ష్యం కావాలని ఆకాంక్షించారు.యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా, శారీరక దృఢత్వం కోసం క్రీడల వైపు మళ్లాలని పిలుపునిచ్చారు. ఈ అకాడమీ ద్వారా మెరుగైన కోచింగ్ అందించి, భవిష్యత్తులో జాతీయ స్థాయి ఆటగాళ్లను తయారు చేయాలని నిర్వాహకులకు సూచించారు. లాయర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చెరువుల పునరుద్ధరణకు ప్రత్యేక కార్యాచరణ

: మంత్రి కొండా సురేఖ

చిన్న వడ్డేపల్లి, ఉర్సు రంగసముద్రం చెరువుల పునరుద్ధరణ పనులకు శంకుస్థాపన

సిఎం 99 రోజుల ప్రణాళికలో భాగంగా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు

**రన్ న్యూస్ / వరంగల్ జిల్లా ప్రతినిధి** నగరంలోని చెరువుల పునరుద్ధరణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణను అమలు చేస్తోందని రాష్ట్ర దేవాదాయ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ తెలిపారు.ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా 99 రోజుల కార్యాచరణ కార్యక్రమంలో వరంగల్ (తూర్పు) నియోజకవర్గ పరిధిలో నిర్వహించిన కార్యక్రమానికి మంత్రి ముఖ్య అతిథిగా హాజరై పలు అభివృద్ధి పనులకు శుక్రవారం శంకుస్థాపనలు చేశారు.ఈ సందర్భంగా 13వ డివిజన్ చిన్న వడ్డేపల్లి చెరువు,40వ డివిజన్ ఉర్సు రంగసముద్రం చెరువులలో రూ.5 కోట్ల వ్యయంతో చేపట్టనున్న పునరుద్ధరణ అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. అమృత్ 2.0 పథకం కింద చేపట్టిన ఈ పనులు పూర్తయ్యే సరికి చెరువుల పరిరక్షణతో పాటు భూగర్భ జలాల పెరుగుదల, పర్యావరణ సంరక్షణ, నగర సౌందర్యం మెరుగుపడుతాయని మంత్రి పేర్కొన్నారు.చెరువులను శుభ్రపరచి, ట్యాంక్‌బండ్ తరహాలో అభివృద్ధి చేయడం ద్వారా ప్రజలకు ఆహ్లాదకర వాతావరణాన్ని అందించనున్నట్లు తెలిపారు. ఉర్సు రంగసముద్రం చెరువు మరియు దేశాయిపేట చెరువుల అభివృద్ధికి ప్రభుత్వం ఇప్పటికే నిధులు మంజూరు చేసినట్లు వెల్లడించారు. ఈ పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురానున్నట్లు చెప్పారు.నగరంలోని వివిధ డివిజన్లలో అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయని, ప్రజల అవసరాలను ముందుగానే గుర్తించి నగర మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, మున్సిపల్ కమిషనర్ ఇన్చార్జి హనుమకొండ జిల్లా కలెక్టర్, చాహత్ బాజ్‌పాయ్ సమన్వయంతో అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నామని మంత్రి వివరించారు.ముఖ్యమంత్రి 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా 5 గ్యారంటీల అమలు జరుగుతోందని ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం, సిఎం బ్రేక్‌ఫాస్ట్ పథకం, రూ.5 లక్షల ఉచిత జీవన బీమా వంటి సంక్షేమ కార్యక్రమాలు అమలులో ఉన్నాయని తెలిపారు.టెక్స్‌టైల్ పార్క్ నేపథ్యంలో మహిళలకు



కుట్టు యంత్రాలపై శిక్షణ ఇచ్చి ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్లు మంత్రి పేర్కొన్నారు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో శిక్షణ అందించడం ద్వారా మహిళలకు స్థిరమైన ఆదాయం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు ఇందుకోసం అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సురేష్ జోషి, మరుపల్ల రవి డివిజన్ అధ్యక్షులు సీనియర్ నాయకులు ఆర్డీఓ లు తహసిల్దార్లు అధికారులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నార

# ఎమ్మెల్యే కార్యాలయంలో పాలీసెట్ వాల్ పోస్టర్ల విడుదల

**రన్ న్యూస్ ఆళ్లగడ్డ /నంద్యాల జిల్లా ప్రతినిధి** ఆళ్లగడ్డలో ఈ విద్యా సంవత్సరం తొలిసారిగా పాలిటెక్నిక్ ఎంట్రెన్స్ (పాలీసెట్) ఎగ్జామినేషన్ కేంద్రాల ఏర్పాటుకు సంబంధించి ప్రభుత్వ అనుమతులు మంజూరయ్యాయి. ఇందుకు సంబంధించిన వాల్ పోస్టర్లను ఎమ్మెల్యే భూమా కార్యాలయంలో శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పి ఆర్ ఓ ప్రసాదు మాట్లాడుతూ ఆళ్లగడ్డలో మొట్ట మొదటిసారిగా పాలిటెక్నికల్ ఎంట్రన్స్ పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం చుట్టుపక్కన ఉన్నటువంటి విద్యార్థిని విద్యార్థులకు మంచి అవకాశం అని వారు అన్నారు మాట్లాడుతూ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ఆళ్లగడ్డ చుట్టుపక్కల ఉన్నటువంటి విద్యార్థిని విద్యార్థులు పరీక్షల కోసం దూర ప్రాంతాలకు వెళ్లకుండా ఆళ్లగడ్డ లోని పాలిటెక్నికల్ ఎంట్రెన్స్ ఎగ్జామ్ ను నిర్వహించాలి అని పట్టుదలతో బోర్డ్ఆఫ్ పాలిటెక్నికల్ ఎంట్రెన్స్ వారితో మాట్లాడి ఆళ్లగడ్డకు పాలిటెక్నిక్ ఎంట్రన్స్ కేంద్రాలను తీసుకురావడం మనం ఎంతో హర్షించదగ్గ విషయమని వారు అన్నారు.పాలిటెక్నికల్ ఎంట్రన్స్ పరీక్షల ఆళ్లగడ్డ కోఆర్డినేటర్ రాజేష్ మాట్లాడుతూ ఎంట్రన్స్ కు అప్లై చేసుకొనుటకు ఏప్రిల్ 9వ తేదీ వరకు గడువు పొడిగించారు అని ఇంకా 10వ తరగతి పరీక్షలు రాసినటువంటి విద్యార్థినీ విద్యార్థులు అప్లై చేసుకోగలరని వారు తెలిపారు.



## బెతేస్థ బాప్టిస్ట్ చర్చిలో గుడ్ ఫ్రైడే ప్రార్ధనలు

మానవాళి పాప ప్రక్షాళన కోసం ప్రాణాన్ని విడిచి మరణాన్ని ఓడించిన క్రీస్తు : సంఘ కాపరి సిహెచ్ రాజు



**రన్ న్యూస్ / వరంగల్ జిల్లా ప్రతినిధి** లోకానికి శాంతి దూతగా వచ్చిన దైవ కుమారుడు ఏసుక్రీస్తు దేవాలయ రక్షకులు గెత్సేమనే తోటలోని అతని అనుచరుడు యూదా ఇస్కరియోతు కుట్ర ద్వారా ఖైదు చెయ్యబడినట్టు సువార్త తెలియజేస్తుందని బెతెస్థ బాప్టిస్ట్ చర్చి లోతుకుంట సంఘ కాపరి రాజు అన్నారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 21వ డివిజన్ కాశిబుగ్గ ఎల్బీనగర్,లోతుకుంట బెతెస్థ బాప్టిస్ట్ చర్చ్ లో శుక్రవారం గుడ్ ఫ్రైడే (శుభశుక్రవారం ) కావడంతో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. పాటల ద్వారా దేవుని మహిమ పరిచిన అనంతరం యేసయ్య సిలువలో పలికిన ఏడు మాటలను సంఘస్తులు అందరి చేత చదివించారు సిలువను గురించిన వాక్యాన్ని యేసయ్య రక్తం ద్వారానే మానవునికి పవిత్రత చేకూరుతుందని ఏడు మాటలు ద్వారా సమస్త మానవాళికి ఎంతో ప్రాముఖ్యత దాగి ఉందని తెలియజేస్తూ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.క్రిస్టియన్లు శుక్రవారం గుడ్ ఫ్రైడే వేడుకలను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు.చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు.ఈ సందర్భంగా పాస్టర్ మాట్లాడుతూ సమస్త మానవాళికి మంచి చేయాలనే తలంపుతో శిలువ అయిన త్యాగమూర్తి ఏసు పరలోక యాత్రను గుడ్‌ఫ్రైడేగా జరుపుకుంటారని పేర్కొన్నారు శాంతి మార్గంలో అందరూ పయనించాలని సూచించారు.ఈ వేడుకలలో తూడి రవీందర్, దౌడు సంపత్,పెండెల శ్రీనివాస్,గణిపాక అనిల్, కొమ్ముల ప్రదీప్,కొడముంజల శేఖర్, సిహెచ్ బోయాజు కె. విజయ్. జె, అనిల్,ఐ.చంద్రమౌళి,కె ప్రవీణ్,స్త్రీలు యవనస్తులు సండే స్కూల్ పిల్లలు సంఘ విశ్వాసులు తదితరులు పాల్గొన్నార

## రోడ్డు ప్రమాదాల నివారణకు "పేస్ వాష్ ప్రోగ్రాము "

జిల్లా వ్యాప్తంగా పోలీసుల ప్రత్యేక చర్యలు. తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్ సుబ్బరాయుడు ఐపీఎస్.ఆదేశాల మేరకు,



**రన్ న్యూస్ తిరుపతి జిల్లా ప్రతినిధి** జిల్లా వ్యాప్తంగా ప్రధాన రహదారులపై రాత్రి వేళల్లో "పేస్ వాష్ ప్రోగ్రాము " కార్యక్రమాన్ని పోలీస్ అధికారులు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం రోడ్డు ప్రమాదాలను నివారించడం. ముఖ్యంగా సుదూర ప్రాంతాల నుండి ప్రయాణించే వాహన డ్రైవర్లు అలసట, నిద్రాహార స్థితి లేదా ఇతర కారణాల వల్ల ప్రమాదాలకు గురయ్యే అవకాశాలు ఎక్కువగా ఉండటంతో, వారికి అప్రమత్తత కల్పించే దిశగా ఈ చర్యలు చేపడుతున్నారు.ఈసందర్భంగా పోలీస్ అధికారులు వాహనాలను నిలిపి, డ్రైవర్లకు ముఖం కడుక్కోవడానికి సదుపాయం కల్పిస్తూ, నిద్రను దూరం చేసుకుని జాగ్రత్తగా ప్రయాణం కొనసాగించాలనే సూచనలు అందిస్తున్నారు. అలాగే రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని అవగాహన కల్పిస్తున్నారు.

## నంద్యాలలో 9 వ తేదీ హజ్ యాత్రికుల శిక్షణ తరగతులు

ముఖ్యఅతిథిగా హాజరవ్వాలని మంత్రి ఎన్ఎండి ఫరూక్ కి ఆహ్వానం




**రన్ న్యూస్ నంద్యాల జిల్లా ప్రతినిధి** నంద్యాల ట్టణంలోని ఆర్కే ఫంక్షన్ హాల్ నందు ఈ నెల 9 వ తేదీన నిర్వహించ తలపెట్టిన హజ్ యాత్రికుల శిక్షణ తరగతులకు హాజరుకావాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనార్టీ సంక్షేమ & న్యాయశాఖ మంత్రి నస్యం మహమ్మద్ ఫరూక్ ని హజ్ కమిటీ ప్రతినిధులు కోరారు. శుక్రవారం నంద్యాలలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో నంద్యాల జిల్లా హజ్ కమిటీ అధ్యక్షులు డాక్టర్ ఇంతియాజ్ అహ్మద్ వారి బృందంతో కలిసి మంత్రి ఫరూక్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శిక్షణ తరగతులకు సంబంధించిన ఏర్పాట్లను మంత్రి కి వివరించి, కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేయాలని ఆహ్వాన పత్రికను అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా హజ్ కమిటీ సభ్యులు మరియు మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

## గిరిజన విద్యార్థుల అభివృద్ధికి వనవాసీ విద్యార్థి నిలయాలు




**చర్ల, ఏప్రిల్ 3 (రన్ న్యూస్):** విద్యార్థులు చదువులపై పూర్తి స్థాయిలో దృష్టి సారించి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని పెద్దమిడిసిలేరు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అరుణ కుమారి సూచించారు. చర్ల మండలం మామిడిగూడెం గ్రామానికి చెందిన తోకల దీక్షిత్‌పార్వతి దంపతుల కుమార్తె దర్శిని జన్మదినం సందర్భంగా వనవాసీ కళ్యాణ పరిషత్ కొమరం భీం విద్యార్థి నిలయానికి 50 కేజీల బియ్యం అందజేసి, విద్యార్థులకు భోజనం మరియు పండ్లు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నిలయ కమిటీ కార్యదర్శి జవ్వాది మురళీకృష్ణ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో అరుణ కుమారి మాట్లాడుతూ, నిరుపేద గిరిజన విద్యార్థుల కోసం వసతిగృహం ఏర్పాటు చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. మారుమూల అటవీ ప్రాంతాల నుంచి వచ్చిన విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను నేర్పించడం గొప్ప విషయమని అన్నారు. ఇక్కడి విద్యార్థులు క్రమశిక్షణకు ప్రతీకగా నిలుస్తారని విన్నానని, అదే విధంగా చదువుల్లో రాణించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఇతర వ్యాపకాలపై దృష్టి సారించకుండా చదువులపై కేంద్రీకరించడం ద్వారా భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవచ్చని సూచించారు. నిలయ కమిటీ కార్యదర్శి జవ్వాది మురళీకృష్ణ మాట్లాడుతూ, దాతల నమ్మకాన్ని నిలబెట్టుకునే విధంగా విద్యార్థులు కష్టపడి చదివి సంస్థకు, తల్లిదండ్రులకు, ప్రాంతానికి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు. దేశవ్యాప్తంగా వనవాసీ కళ్యాణ పరిషత్ ఆధ్వర్యంలో 442 విద్యార్థి నిలయాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిలయ కమిటీ ఉపాధ్యక్షులు గోగికార్ రాంలక్ష్మణ్, సహ కోశాధికారి వేములపల్లి ప్రవీణ్ బాబు, నిలయ ప్రముఖ్ గొంది ప్రసన్నకుమారి, తోకల దీక్షిత్, పార్వతి, దర్శిని తదితరులు పాల్గొన్నారు.

## తిరుపతి రుయాలో రూ.50వేల ఇంజెక్షన్ ఫ్రీ.



**రన్ న్యూస్ తిరుపతి జిల్లా ప్రతినిధి** బ్రెయిన్ స్ట్రోక్ అత్యంత ప్రమాదకరం. చికిత్సకు రూ.లక్షలు ఖర్చు చేయాలి. తిరుపతి రుయాలో ఉచితంగా వైద్యం అందిస్తున్నారు. మంగళ, శుక్రవారం న్యూరాలజీ ఓపీ ఇస్తారు. అత్యవసర వైద్యం 24గంటలు అందిస్తారు. చేయి, కాలు, మాట పడిపోవడం, మూతి వంకర పోవడం, కళ్లు కనిపించకపోవడం బ్రెయిన్ స్ట్రోక్ లక్షణాలు. సకాలంలో గుర్తించి ఇక్కడికి తీసుకొస్తే రూ.50వేల విలువైన ఇంజెక్షన్ వేస్తారు. 90శాతం ప్రాణాపాయం తప్పుతుంది.

## పలు వివాహది శుభకార్యాలలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే నాగరాజు



**రన్ న్యూస్ / వరంగల్ జిల్లా ప్రతినిధి** హన్మకొండ భీమారం యం టి అర్,గార్డెన్స్ నందు పెండల కుమార్ ముదిరాజ్ - అనూష ల వివాహ మహోత్సవంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన గౌరవ వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు అనంతరం ఐనవోలు మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు యాకర సాంబయ్య తమ్ముడి కుమార్తె వివాహ మహోత్సవంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఎమ్మెల్యే వెంట ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## అపరిచిత వ్యక్తులతో జాగ్రత్త

తెలియని వ్యక్తులకు డబ్బులు ఇవ్వద్దు. ఫోన్ పే, గూగుల్ పే వంటివి చేయించుకోవద్దు.

మోసాలు చేస్తారు... బ్యాంకు ఖాతా లు, ఫోన్ పే బ్లాక్ అవుతాయి ఏటీఎంల వద్ద అప్రమత్తంగా ఉండాలి!



**రన్ న్యూస్ కర్నూలు జిల్లా ప్రతినిధి** కర్నూలు జిల్లా ప్రజలకు హెచ్చరిక జారీ చేస్తూ, జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపిఎస్ కీలక సూచనలు చేశారు.ఇటీవల ఏటీఎం కేంద్రాల వద్ద అపరిచిత వ్యక్తులు అత్యవసరం ఉందని చెప్పి, డబ్బులు తీసుకొని ఫోన్ పే చేసినట్లు చూపించి అమాయక ప్రజలను మోసం చేస్తున్న ఘటనలు పెరుగుతున్నాయని ముఖ్యంగా ఫోన్ పే ద్వారా డబ్బులు పంపుతాము" అంటూ మోసాలకు పాల్పడుతున్నారని ఇలాంటి మోసాలపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపిఎస్ జిల్లా ప్రజలకు శుక్రవారం ఒక ప్రకటన లో తెలిపారు. మోసం ఎలా జరుగుతోంది? అపరిచితులు ముందుగా డబ్బులు తీసుకుంటారు తరువాత ఫోన్‌పే / ఇతర డిజిటల్ యాప్ ద్వారా డబ్బులు పంపినట్లు చూపిస్తారు. కానీ ఆ డబ్బులు బ్యాంక్ ఖాతాలో జమ కావు లేదా "హోల్డ్"లో పడిపోతాయి. బాధితులు డబ్బులుకోల్పోవడంతో పాటు, వారి బ్యాంక్ ఖాతాలు / డిజిటల్ అకౌంట్లు బ్లాక్ అయ్యే ప్రమాదం ఉంటుంది. సైబర్ నేరగాళ్లు ఈ విధానంలో "మ్యూల్ అకౌంట్లు" ఉపయోగించి మోసాలు చేస్తున్నారు. ప్రజలు తప్పక పాటించాల్సిన జాగ్రత్తలు:-: ఏటీఎం కేంద్రాల వద్ద అపరిచితుల సహాయం తీసుకోవద్దు. తెలియని వ్యక్తులతో డిజిటల్ లావాదేవీలు చేయవద్దు. "అత్యవసరం" అంటూ నమ్మించే వ్యక్తులను నమ్మవద్దు. మీ బ్యాంక్ వివరాలు, ఓటీపీలు ఎవరికీ ఇవ్వొద్దు.అనుమానాస్పద వ్యక్తులను వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వండి. సైబర్ మోసం జరిగితే వెంటనే:1930 సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్‌కు కాల్ చేయండి. ఌఌ.ఌఎఎవతీఌతీఆఎవ.ఠ్రశీజ.ఆఅ- లో ఫిర్యాదు నమోదు చేయండి.ఒక గంటలోపు ఫిర్యాదు చేస్తే డబ్బు తిరిగి పొందే అవకాశం ఎక్కువగా ఉంటుంది.కర్నూలు జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండి, ఇలాంటి సైబర్ మోసాలకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ విజ్ఞప్తి చేశారు.

## రాజధానిని మార్చటం ఇక ఎవరి తరం కాదు-

రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ సుబ్బారెడ్డి



**రన్ న్యూస్ ఆళ్లగడ్డ/నంద్యాల జిల్లా ప్రతినిధి** రాజధానిని మార్చటం ఎవరి తరం కాదని రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్, సీనియర్ టీడీపీనాయకులు ఏ.వి.సుబ్బారెడ్డి పేర్కొన్నారు.శుక్రవారం ఆళ్లగడ్డ పట్టణంలోని ఏవి ప్లాజా ఆవరణంలో స్థానిక టీడీపీ నాయకులు కార్యకర్తలు అమరావతి రాజధానిగా బిల్లు ఆమోదం పొందిన సంతోషంలో సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏ.వి.సుబ్బారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏ. వి సుబ్బారెడ్డి మాట్లాడుతూ నిన్న పార్లమెంటులో బిల్ ఆమోదం పొందినందుకు సంతోషం వ్యక్తం చేశారు.దాదాపు ఏడు సంవత్సరాలుగా మన రాష్ట్రనికి రాజధాని లేకుండా ఉండటం ఆవేదన కలిగించిందని అయితే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు .ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లోకేష్ బాబు చొరవతో రాజధానిగా అమరావతిని ఏర్పాటు చేసి భవిష్యత్తులో ఎవరు మార్చలేని విధంగా పార్లమెంటులో బిల్లును ఆమోదం చేయించిన ముఖ్యమంత్రి కి, ఉపముఖ్యమంత్రికి మంత్రి లోకేష్ బాబుకు,ప్రధాని మోదీ కి, కేంద్ర హోమ్ మినిస్టర్ అమిత్ షా కి ఏ.వి.సుబ్బారెడ్డి ధన్యవాదాలు తెలియజేశారు. రానున్న రోజుల్లో ప్రభుత్వ కార్యక్రమాలలో బీజేపీ నాయకులను & జనసేన పార్టీ నాయకులను కలుపుకొని వెళతానని ఏ.వి. సుబ్బారెడ్డి స్పష్టంచేశారు.అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు చేశారు. కార్యక్రమంలో ప్రముఖ సీనియర్ న్యాయవాదిసూర్యనారాయణరెడ్డి ది నంద్యాల కమ్యూనికేషన్ కేబుల్ ఛానల్ మేనేజర్ ధనుంజయ రెడ్డి, టిడిపి నాయకులతో పాటు పెద్ద సంఖ్యలో ఏవీ అభిమానులు పాల్గొన్నారు.